సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 21, జూలై 2024 పేజీలు - 8

# స్వామివారిని దర్శించుకున్న న్యాయస్థాన న్యాయమూర్తి జస్టిస్ మౌషిమి భట్టాచార్య



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శనివారం శ్రీ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న గౌరవ ఉన్నత న్యాయ స్థాన న్యాయ మూర్తి జస్టిస్ మౌషిమి భట్టాచార్య వారికి దర్శన ఏర్పాట్లు గావించి అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా కార్యనిర్వహనాదికారి భాస్కర్ రావు స్వామి వారి ప్రసాదం అందజేశారు.

### మండలాలు, మున్సిపాలిటీలలో

# రుణమాఫీ ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రుణమాఫీకి సంబంధించి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకుగాను ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే అన్ని మండల కేంద్రాలు, మున్సిపాలిటీలలో ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. రుణమాఫీ కింది జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణాలు మాఫీ అయిన రైతులు సుమారు 83000 మంది ఉండగా, ఇప్పటి వరకు 80 వేల మందికి వారి ఖాతాలలో రుణమాఫీ మొత్తం జమైందని, తక్కిన వారిని వివిధ కారణాల వల్ల జమ కాలేదని వాటన్నింటిని నిశితంగా పరిశీలించి సోమవారం సాయంత్రం వరకు సమర్పించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదుల విభాగాలను అన్ని బ్యాంకులలో సైతం ఏర్పాటు చేయాలని బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రుణాలను మాఫీ జమ చేయడం లేదా కారణాలను సమర్పించాలిని ఆదేశించారు. జిల్లాలో అర్హులైన రైతులందరితో రైతు భీమా చేయించాలని, నెలాఖరు వరకు రైతు భీమా రెన్యువల్స్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టకర్ టి. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పిసీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డీఓ నాగిరెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# శిశు గృహ సేవలు భేష్

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

### ఎలాంటి ఆధారం లేని మహిళలకు సఖి, స్వధార్ కేంద్రాలు అండగా నిలబడాలి





**నల్గొండ జిల్లా బ్యూరో**

శిశు గృహ, సఖి, స్వధార్ గృహాలపై ఎలాంటి ఆధారం లేని వారికి అండగా ఉంటామనే నమ్మకాన్ని కలిగించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న బాలసదన్, శిశు గృహ, సఖి, స్వధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ బాలసదనం సందర్శించి అక్కడ ఉన్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చండూరు మండలం పురంపల్లికి చెందిన నాలుగో తరగతి చదివే పూజితను తల్లిదండ్రులు బలవంతంగా చదువు మాన్పించగా చదువుకోసం శిశుగృహకు వచ్చినట్లు జిల్లా కలెక్టర్‌కు తెలుపగా, తక్షణమే కలెక్టర్ స్పందించి మంచి పాఠశాలలో చేర్పిస్తామని, మంచి చదువు చెప్పిస్తామని, భోజనం, బట్టలు ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. పక్కనే ఉన్న శిశుగృహను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రస్తుతం ఎంతమంది చిన్నారులు శిశు గృహాలు ఉన్నారని? ప్రతిరోజు డాక్టర్ పర్యవేక్షిస్తున్నారా? వారికి పాలు, ఇతర సంరక్షణ ఎలా చేస్తున్నారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రకాశం బజార్‌లో ఉన్న సఖీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జులై నెలలో నమోదైన కేసుల వివరాలను అడగగా 28 కేసులు ఇప్పటి వరకు నమోదయ్యాయని నిర్వాహకులు తెలిపారు. భార్య భర్తల తగాదాలు, పోక్సో కేసుల వంటివి ఇక్కడికి వస్తున్నాయని తెలుసుకొని సఖీ కేంద్రం పనితీరుపై ఆయన స్వయంగా 181 కాల్ సెంటర్‌కు సాధారణ వ్యక్తిలో ఫోన్ చేసి మాట్లాడారు, అనంతరం జిల్లా కలెక్టర్ స్వధార్ గృహ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడున్న మహిళలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ ఎక్కడి నుండి వచ్చారని ఏం చేస్తున్నారని అడిగారు. శిక్షణ తర్వాత ఏదైనా పని చూపిస్తే చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆయా కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

# నల్లగొండను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

### - నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్





మునుగోడు, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం అని నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. శనివారం మునుగోడు పోలీస్ స్టేషన్‌లో అక్రమ గంజాయిని విక్రయిస్తున్న అయిదుగురు నిందితులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ.25 వేల రూపాయల విలువ గల 5 ప్యాకెట్లలో 1 కెజి గంజాయి, 4 సెల్ ఫోన్‌లు, 2 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలన నిమిత్తం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రత్యేక చర్యలు చేపట్టింది అని తెలిపారు. అందులో బాగంగా నల్లగొండ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలోని ప్రతి పోలీస్ సిబ్బంది పని చేయాలని సూచించారు. తల్లిదండ్రులు యువతను మత్తు పానీయాలకు అలవాటు పడకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారికి డిఅడిక్షన్ సెంటర్లో కౌన్సిలింగ్ ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రి పిల్లల పట్ల అజాగ్రత్త వహించ కూడదని హెచ్చరించారు. ముఖ్యంగా యువత పక్కదారి పట్టుకుండ వారికి బాధ్యలతో కూడిన కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ఈ నెల 20న నల్గొండ డీఎస్పీ పర్యవేక్షణలో లక్ష్మి దేవిగూడెం రోడ్ ప్రక్కన గల పశువుల సంతలోని షెడ్ వద్ద ఐదుగురు వ్యక్తులు గంజాయి అమ్ముచున్నారన్న అని సమాచారం మేరకు మునుగోడు యస్.ఐ చందా వెంకటేశ్వర్లు, వారి సిబ్బందితో వెళ్లి లక్ష్మీదేవి గూడెం వద్ద (5) మంది వ్యక్తులు, రెండు మోటార్ సైకిల్ లతో పశువుల సంతలోని షెడ్‌లో అనుమానాస్పద స్థితిలో ఉండగా యస్.ఐ తన సిబ్బందతో విచారణ చేయగా మేము హైదరాబాద్ లోని ధూల్ పేట్ చెందిన గుర్తు తెలియని మిగతా 2లో

### తక్షణమే ఎస్ఎల్ బిసి సొరంగానికి

# నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి

### ఎస్ఎల్‌బిసి సొరంగం పనులు సందర్శనలో జూలకంటి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ జిల్లాకి శాశ్వత నీటి పరిష్కారానికి ఎస్ఎల్‌బిసి సోరంగమే శరణ్యమని, ఈ సొరంగానికి రాబోయే శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో తగిన నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన కాలపరిమితి నిర్ణయించి పూర్తి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నాడు ఎస్ఎల్‌బిసి సొరంగ పనులను సీపీఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. వారు ఈ సందర్భంగా జరుగుతున్న పనులను జెపి అసోసియేట్స్‌ను అడిగి తెలుసుకున్నారు. 2023 శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పూర్తి చేస్తుందని జిల్లా ప్రజలకు మిగతా 2లో

సూర్య



# నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)



వాగ్దానం చేశారని గుర్తు చేశారు. గతంలో కేటాయించిన బడ్జెట్ కంటే ఎక్కువ బడ్జెట్ కేటాయించి పూర్తిచేయాలన్నారు. ఇప్పటి వరకు సొరంగం పనులు 34.37 కిలోమీటర్లు తవ్వారని ఇంకా 9.5 కిలోమీటర్లు తవ్వాల్సి ఉంద ని అన్నారు. తవ్వాల్సిన టిబిఎం మిషన్స్ మరమ్మత్తులు చేయాల్సి ఉందన్నారు 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 8 మాసాలు కావస్తున్న జిల్లా మంత్రులు ఈ ప్రాజెక్టు పూర్తికి కావాల్సిన చర్యలు తీసుకోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా పర్యటన సందర్భంగా పాలమూరు, రంగారెడ్డి, డిండి, ఎత్తిపోతల పథకము గురించి ప్రస్తావించారు తప్పా ఎస్ఎల్‌బిసి సొరంగం గురించి మాట్లాడలేదన్నారు. శాశ్వత పరిష్కారమైన శ్రీశైలం సొరంగ మార్గానికి రెండవ సారి 2005లో ఆనాటి ప్రభుత్వం 1925 కోట్లతో పూర్తి చేస్తామని పరిపాలన అనుమతి ఇచ్చింది. అనేక అవాంతరాలు అధిగమించి 2008లో పనులు ప్రారంభించింది. 5 సంవత్సరాల్లో సొరంగ పనులు పూర్తిచేస్తామని ప్రభుత్వం, కాంట్రాక్టు కంపెనీలు ప్రకటించాయి. నేటికి 18 సంవత్సరాలు గడిచినా సొరంగం పనులు పూర్తి కాకపోవడం ఆందోళనకరమన్నారు. నల్గొండ జిల్లా ప్రజలు దశాబ్దాల పాటు సాగించిన పోరాటల ఫలితంగా ఎస్ఎల్‌బిసి (శ్రీశైలం ఎడమగట్టు కాల్వ) ఆచరణ రూపం దాల్చింది. ఎగువ, దిగువ కాలువల ద్వారా 3 లక్షల ఎకరాలకు సాగునీరు, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరందించాలని లక్ష్యంగా నాటి పాలకులు నిర్ణయించారు. ఆ తర్వాత కొంతకాలానికి ఉదయసముద్రం ఎత్తిపోతల ద్వారా మరో 1 లక్ష ఎకరాలకు సాగునీరిస్తామని ప్రకటించారు. దీనికి శాశ్వత పరిష్కారం సొరంగ మార్గంగా తాత్కాలికంగా పుట్టంగండి, ఫాల్తీన్ తండాల వద్దనుండి నీటిని లిఫ్టుల ద్వారా ఆయకట్టకు సాగునీరు, రక్షిత మంచినీరు అందించుటకు నిర్దేశించారు. పుట్టగండి నుండి 4 మోటార్లను ఎల్లప్పుడు నడుపుతూ నీరిస్తామని చెప్పిన గత పాలక ప్రభుత్వాలు (టిడిపి, కాంగ్రెస్, బీఆర్ఎస్) ఎక్కువ కాలం కేవలం 3 మోటార్లు నడిపించడం, ఇందులో 2 మోటార్లు నీరు హైదరాబాద్ జంటనగరాలకు తాగునీరు 3 పైప్‌లైనట్ల ద్వారా సరఫరా చేయడం మరో మోటారు నీరు నల్లగొండ జిల్లాలోని ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు అందించడంతో ఎస్ఎల్‌బిసి తాగునీటి ప్రాజెక్టుగా మారిపోయింది. ఆయకట్టుకు సాగునీరు ఆరుతడి పంటలకు కూడా పోతున్నది. గత ప్రభుత్వం లాగా ఈ ప్రభుత్వం కూడా సొరంగం ఎడల నిర్లక్ష్యం చేస్తే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని చెప్పారు. ఈ పరిశీలన కార్యాక్రమంలో సీపీఎం నాయకులు బొంతల చంద్రారెడ్డి, తుమ్మల వీరారెడ్డి, డబ్బీకార్ మల్లేశం, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కె. నాగిరెడ్డి, సిహెచ్ లక్ష్మీనారాయణ, వి. వెంకటేశ్వర్లు, కంబాలపల్లి ఆనంద్, వెంకటయ్య, ఎమ్‌డి సలీం పుచ్చకాలయ నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, ఊట్కూరి నారాయణ రెడ్డి, తుమ్మల పద్మ, మల్లం మహేష్, కొండా అనురాధ, రాగిరెడ్డి, మంగారెడ్డి, కత్తి శ్రీనివాస్ రెడ్డి, నన్నూరి వెంకటరమణారెడ్డి, ఎం. భిక్షం, ఎస్. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తుల దగ్గర (5) ప్యాకెట్లు లలో 200 గ్రాములు రూ. 2,000/- ల చొపున మొత్తం రూ.10,000/- గంజాయిని కొనుగోలు చేసి, మోటార్ సైకిల్ పై లక్ష్మి దేవిగూడెం రోడ్ ప్రక్కన గల పశువుల సంత లోని షెడ్ వద్దకు తీసుకవచ్చి, వారి స్నేహితులకు తెలియపరుచుతామని, అక్కడికి వచ్చి అట్టి గంజాయిని 200 గ్రాములు ల చొప్పున తీసుకొని, గంజాయి త్రాగే వ్యక్తులకు విక్రయిస్తున్నట్లు తెలియజేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి అందాజ 1000 గ్రాములు గంజాయిని, (4) సెల్ ఫోన్‌లు, గంజాయి రవాణా చేయుటకు ఉపయోగించిన రెండు బైకులను మరియు 4 సెల్ ఫోన్ లను స్వాదిన పరుచుకున్నట్లు తెలిపారు.ఇట్టి వ్యక్తులు తక్కువ ధరకు గంజాయిని దూల్పెట్, హైదరాబాద్ నందు గుర్తు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి, మునుగోడు చుట్టు ప్రక్కల వారికి ఎక్కువ ధరకు అమ్ముతున్నారని తెలిపారు. ఇందులో బాగముగా 35 మంది భాదితులను గుర్తించి, వారిలో కొంత మందికి పరీక్షలు చేయగా గంజాయి సేవించినట్లుగా రిపోర్ట్ వచ్చినది అని పేర్కొన్నారు. వారిలో కొంత అందరికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. గంజాయిని కేసును చాలా చాకచక్యంగా ఛేదించిన నల్లగొండ డియస్పి కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో చండూర్ సి.ఐ ఎ.వెంకటయ్య ఆధ్వర్యంలో మునుగోడు యస్.ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు, సిబ్బంది రమేశ్, నర్సింహా, వెంకన్న, నాగేశ్వర రావు, ఆంజనేయులు, జానీ, మోహన్‌లను జిల్లా యస్.పి అభినందించారు. ఈ కార్యక్రమంలో చండూరు ఎస్సై ఉప్పు సురేష్, గట్టుప్పల్ ఎస్సై గుత్తా వెంకట్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపల్లిలో అబివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

**– చుక్క స్వామి**



భువనగిరి మేజర్‌న్యూస్ః శనివారం మండల పరిదిలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మరియు మండల కాంగ్రేస్ ఉపాధ్యక్షులు చుక్క స్వామి ఆద్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని అయన నివాసంలో కలసి గ్రామములో అబివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేయాలని వినతి పత్రంను ఇచ్చారు.ఈ సందర్బంగా మాటటాడుతు చిన్నేరు గురకాల మడుగు అనే ప్రాంతంలో ఒక చెక్ డ్యాం ఏర్పాటు చేయాలని కోరారు.దాని వలన సుమారు 5వేల ఎకరాలకు నీరు అందుతుందని తెల్పారు.బోర్‌లలో కూడ నీటి మట్టం పెరుగుతుం దని తెల్పారు. రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెల్పారు.ఈ కార్యక్రమములో రావి సురేష్ రెడ్డి,గాదె కరుణాకర్,గ్రామ శాఖ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు చుక్క ఆశోక్,వనగంటి బాలు,బన్నీ పాల్గోన్నారు.

# మొక్కలను నాటుద్దాం పర్యావరణంను కాపాడుద్దాం

**చైర్మన్ వెన్‌రెడ్డి రాజు**




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః 75వ వనమహోత్సవం సందర్భంగా బంగారుగడ్డలో ఉన్న తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమమునకు మున్సిపాల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ముఖ్య అతిధిగా పాల్గోన్నారు.ఈ సందర్బంగా చైర్మన్ రాజు మాటలాడుతు ప్రతి ఒక్కరు ఒక చెట్టును నాటాలని పిలుపునిచ్చారు.చెట్ల వలన గాలీలో ఆక్సీజన్ పురుగుతుందని తెల్పారు. వాతవరణంలోని మార్పులను కాలుష్యం కాకుండ చేస్తుందని తెల్పారు.విద్యార్దులు తమ ఇండ్లలో కూడ ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటి దానిని సంరక్షించుకోవలసిన భధ్యత కలదని అన్నారు.ఈ కార్యక్రమము "ఇంటింట మొక్కలు పెంచుదాం-ఊరంతా పచ్చదనం నింపుదాం అనే నినాధంతో విద్యార్దులతో కలసి ర్యాలీలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమములో మున్సిపాల్ కమీషనర్ వెంకటేశ్వర నాయక్, కాంగ్రేస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి,మండల అధ్యక్షులు బోయ దేవెందర్, కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్,బండమీది మల్లేష్,కొయ్యాడ సైదులు,ఉబ్బ వెంకటయ్య, తాడూరి పరమేష్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,అంతటి బాలరాజు,స్కూట్ ప్రిన్సిపాల్ సరోజినీ,ఎస్‌ఎంసి చైర్మన్ చింతల సాయిలు పాల్గోన్నారు.

# పాఠశాలను, పిహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మునగాల,మేజర్‌న్యూస్:మండల కేంద్రం లోని జిల్లా పరిషత ఉన్నత పాఠశాల ను ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.పిహెచ్‌సీ లో వైద్య అధికారి లేక పోవడం తో ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేసారు.ల్యాబ్ టెక్నీషియన్ కూడా లేక పోవడం తో సిబ్బందిని ప్రశ్నించగా కౌన్సిలింగ్ కు వెళ్ళినట్లు తెలిపారు.జిల్లా పరిషత ఉన్నత పాఠశాల లో మాట్లాడుతు విద్యార్ధులకు నాణ్యమైన విద్య ను అంధించాలన్నారు.పాఠశాల సమస్యలను ప్రధానోపాధ్యాయులు పిడతల వెంకటేశ్వర్లు, గణితయ ఉపాధ్యాయుడు అంజన్ రెడ్డిని అడిగి తెలుసకున్నారు.

# సమావేశంలో పాల్గోన్న మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్



భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ః శనివారం జరిగిన తెలంగాణ కౌన్సిల్ ప్రాంగణంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర మాజీ ఎమ్మెల్యేలే మరియు ఎంఎల్‌సిల రాష్ట్ర అసోసియోషన్ సమావేశంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ పాల్గోన్నారు.ఈ సమావేశంలో పలువురు మాజీ ఎమ్మెల్యే, ఎంఎల్‌సిలు పాల్గోన్నారు.

# చందుపట్ల అంగన్వాడిలో అక్షరాభ్యాసం

**– టీచర్ భాగ్య**



భువనగిరి మేజర్‌న్యూస్ః"అమ్మమాట-అంగన్వాడి భాట"కార్యక్రమములో భాగంగా మండల పరిదిలోని చందుపట్ల గ్రామములోని అంగన్వాడి కేంద్రంలో శనివారం అంగన్వాఢి ఉపాధ్యాయురాలు భాగ్య ఆద్వర్యంలో ఐదుగురు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమము నూతనంగా అంగన్వాఢికి విచ్చేసిన చిన్నారులు వారి తల్లిదండ్రులతో కలసి ఒక పండుగ వాతవరణంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్వాభి కేంద్రంను రంగు రంగు పూలతో ఆలంకరించారు. అనంతరం నూతనంగా అంగన్వాఢి సెంటర్‌కు విచ్చేసిన చిన్నారులచే కేంద్రంలో చెట్లను నాటించారు. అక్షరాభ్యాస కార్యక్రమములో చిన్నారులు,తల్లిదండ్రులు పాల్గోన్నారు.

# వ్యవసాయ బావిలో పడి రైతు మృతి



రాజాపేట మేజర్ న్యూస్ః ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి చెందన ఘటన కుర్రారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నిమ్మల అనంతరెడ్డి(50) వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు పోయి శుక్రవారం రాతి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సబ్యులు పలుచోట్ల గాలించారు. చివరకు బావిలో వెతకగా తీవ్ర గాయాలతో పడి ఉన్నాడు. స్థానికుల సహకారంతో పైకి తీసి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుని కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేందర్ యాదవ్ తెలిపారు.

# ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కును భాధితులకు అందించిన ఎమ్మెల్యే



భువనగిరి మేజర్న్యూస్ఃమండల పరిదిలోని హన్మాపురం గ్రామానికి చెందిన బిచ్చాల సుగుణమ్మ వైఫ్ఆఫ్ ఎట్టయ్య కు అత్యవసర చికిత్స నిమిత్తం వచ్చిన చెక్కును భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదగా భాధిత కుటంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటలాడుతు ఈ అవకాశంను అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మేటి వెంకటేష్ యాదవ్,పీసీసీ డెలిగెట్ తంగళ్లపల్లి రవి కుమార్,బొబ్బిలి నర్సిరెడ్డి,అన్మగంటి బాల్రాజ్ పాల్గోన్నారు.

# త్రినిటీ హైస్కూల్లో ఇంటర్నేషనల్ "మూన్ డే"కార్యక్రమము

చౌటుప్పల్ మేజర్న్యూస్ఃజాబిల్లిపై పరిశోధనలో భాగంగా మొట్టమొదటి మానవులు జాబిల్లిపై అడుగు పెట్టిన నీల్ ఆర్మాస్ట్రాంగ్ హెడ్విన్ బస్ ఆస్టిన్ జూలై-20వ తేదిన 1969లో అడుగుపెట్టిన సందర్బంగా మండల కేంద్రంలోని త్రినిటీ విద్యా సంస్దల ఆద్వర్యంలో ప్రపంచ చందమామ ఇంటర్నేషనల్ మూన్ డే గా నిర్వహిస్తున్న సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్దులు అందరిక్ష ప్రయాణ దుస్తులలో అందరిని ఆహ్లద పరిచినారు.విద్యార్ధిని విద్యార్దులందరు మరియు ఉపాధ్యాయులు నీలి రంగు దుస్తులలో వచ్చి నీలి రంగు గాలి బుడగలు నీలిరంగులో పాఠశాల ఆవరణను ఆలంకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, డైరెక్టర్ డా॥జ్జీని మంజుల మాటలాడుతు ప్రతి ఒక్కరు చందమామనే కాక అన్ని గ్రహలను విహరించాలని,ఆ దిశగా ప్రయోగాలు చేయాలని అన్నారు.నీలీరంగు ప్రశాంతతకు ప్రేరణ అని,విశాలమైన హృదయం కల్గి ఉండాలని, జీవకోటి మనుగడ ఆకాశం వర్షిస్తేనే జరుగుతుందని తెల్పారు. ఈ కార్యక్రమములో సంస్దల చైర్మన్ కే.వి.బి కృష్ణారావు,లోవ కుమారి, భార్గవి, వనజ పాల్గోన్నారు.



# శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో భోనాలోత్సవం



చౌటుప్పల్ మేజర్న్యూస్ఃమండల పరిదిలోని దండు మల్కాపురం గ్రామములో జరుగుతున్న భోనాలు సందర్భంగా మొదటి రోజు ఖండ దీపారాధన,గణపతి పూజ, పుణ్యా వచనము,అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమములో నల్లగొండ జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ సహయ కే.మహేందర్ కుమార్ మరియు ఆలయ నిర్మాణ అధికారి మోహన్బాబు పాల్గోన్నారు.ఈ కార్యక్రమములో దేవాలయ ఉత్సవ కమీటి సభ్యులు చిలుకూరి మల్లారెడ్డి,బుర్ర స్వామి,ముదిగొండ రమేష్,గుండు శ్రీ హరి గౌడ్,చిట్టెంపల్లి జంగయ్య,ఈడుదుల విజయ్,మాజీ .జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్రెడ్డి పాల్గోన్నారు.

# వార్డులను పరిశీలించిన చైర్మన్ పోతంశెట్టి



భువనగిరి మేజర్న్యూస్ఃశనివారం రాత్రి నుండే వానలు పడుతున్న ఉదయం నుండి భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బందితో కలసి 26వ వార్డులో పర్యటించారు. వార్డులోని ప్రతి గల్లీగల్లీ తిరిగి వర్షం కారణంగా ప్రజలేవరు ఇబ్బందులు పడకుండ ,వర్షం నీరు ఎక్కడ కూడ నిలువ కుండ తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.ఒక దగ్గర అండర్ డ్రైనేజీ మురికి నీరు నిండు ప్రజలు భాధ పడుతుంటే తానే సిబ్బందితో కలసి మ్యాన్హోల్పైన ఉన్న మూతను తీసి,శానిటేషన్ సిబ్బందితో నీరు మొత్తపోయే వరకు క్లీన్ చేయించారు.మ్యాన్ హోల్స్ దూరంగా ఉండడంతో క్లీన్ చేయాలంటే చాలా ఇబ్బందులు తలేత్తుతున్నాయని,దగ్గర దగ్గర మ్యాన్హోల్స్ ఉండే విధంగా కొత్తవి నిర్మాణం చేయడం జరుగుతుందని తెల్పారు.వర్షకాలంతో వనాలు పడుతున్న సందర్బంగా శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు శుబ్రం చేయాలని,ప్రజలు కూడ అప్రమత్తంగా ఉండాలని తెల్పారు.

# దాతల సహాకారంతో పాఠశాలల అభివృద్ధి

## ఎంఈఓ సలీం షరీఫ్



అనంతగిరి, మేజర్న్యూస్ : దాతల సహాకారంతో పాఠశాలల అభివృద్ధి జరుగుతుందని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రంగయ్యగూడెంలో ప్రధానోపాధ్యాయులు సతీష్ ఆధ్వర్యం లో ఓ దాత సహాయం తో విద్యార్దులకు పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు పంపిణీ చేసిన కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడారు. దాతలను అభినందించారు.ఈకార్యక్రమం లో అధ్యక్షుడు షేక్ యాకోబు,పాషా, ఉపాధ్యాయులు ఉపేందర్,పాలవరం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్.డి.సైదులు,మాజీ ఉప సర్పంచ్ కమల్, గ్రామ పెద్దలు సయ్యద్, సిరాజ్,ఖాసీంరాజ్వీ, షరీఫ్,హుస్సేన్,సైదా,సాధిఖ్ తదితరులు ఉన్నారు.

# గ్రామాలలో జెండావిష్కరణలు జరగాలి



నిడమనూర్, మేజర్న్యూస్ః నిడమనూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ దిమ్మల నిర్మాణం, జెండా ఆవిష్కరణలు జరగాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న అన్నారు. మండల పరిధిలోని వల్లభాపురంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా అనేక సామాజిక మానవత ఉద్యమాలతో తెలుగు నేలలో పున పాలకుల కుట్రలు చేదిస్తే ఉద్యమ ద్రోహులు వెన్ను పోట్లును భరిస్తూ, స్వార్థపరుల కల్పించే అడ్డంకులను ఎదుర్కుంటూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 ఏండ్లుగా సజీవంగా నిలబడిందంటే మందకృష్ణ మాదిగ సమర్ధవంతమైన నాయకత్వమే కారణమన్నారు. ఇన్ని ఏండ్ల పోరాటంలో మాదిగ జాతికి ఆత్మగౌరవం అస్థిత్వం, గుర్తింపుతో పాటు మొదటి దశలో ఎస్సీ వర్గీకరణ సాధించడం ద్వారా 25 వేల ఉద్యోగాలను ఎమ్మార్పీఎస్ అందించిందన్నారు. అలాగే మానవతా ధృక్పథంతో గుండె బజ్జుల చిన్నారుల కోసం, వికలాంగులు, వృద్దులు, వితంతువుల కోసం, తెలంగాణ అమర వీరుల కోసం హత్యలకు అత్యాచారాలకు గురైన మహిళల కోసం ఇలా ఎన్నో పోరటాలు చేసి వారి సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోవిందు, రమణయ్య, ఇరుగంటి శ్రీను, బోయ రవి, బొల్లంపల్లి మైసయ్య, ఇరుగంటి లింగయ్య, గోవిందు, బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అలీస్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్

# తెలంగాణ అధ్యక్షులుగా బిషప్ దుర్గం ప్రభాకర్




చివ్వెంల, మేజర్న్యూస్ : జిల్లా కేంద్రంలోని 4వ వార్డు ఖాసీంపేట నందు బేతెస్థ మినిస్ట్రీస్ 17వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మీటింగ్ నందు ముఖ్య అతిథిగా శనివారం ఆలీస్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ మెల్బోర్న్-ఆస్ట్రేలియా సంస్థ ఫౌండర్, చైర్మన్ ఆలీస్ మద్దినేని పాల్గొని ఆ యొక్క సంస్థను ఇండియాలో ప్రారంభోత్సవం చేసి బిషప్ దుర్గం ప్రభాకర్ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన అంతర్జాతీయ చైర్మన్కు కృతజ్ఞతలు తెలుపుతూ, సామాజిక అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంనకు ప్రసంగికులుగా పాస్టర్ సి.హెచ్ డేవిడ్, న్యూ కవనెంట్ చర్చ్ బాపట్ల, పాస్టర్ సిహెచ్ శ్యామ్ ప్రసాద్ ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్, బ్రదర్ ఇమ్మానియెల్, బిషప్ జాన్ కాంతారావు, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, సూర్యాపేట, నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, రెవ.డా. పంది మార్క్, పాస్టర్ ఊటుకూరి రజాఉ, బ్రదర్ మందుల బాబు రావు, పాల్వాయి అజయ్, వల్లెపు సురేష్, కొమ్ము హోసన్నా, తదితరులు పాల్గొన్నారు.

# డాక్యుమెంట్ పోయినవి

నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డు నుండి రిజిస్ట్రేషన్ ఆఫీస్కు 18/7/24 రోజున బస్లో ప్రయాణం చేస్తున్న సమయంలో డాక్యుమెంట్ నెంబర్ 4279/1983 అను నెంబర్ గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ కలిగిన బ్యాగ్ పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబర్లో సంప్రదించండి. బి.లలిత, భర్త శంకర్, సెల్ : 7386999138.

### విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనలో

## తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి



కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : విద్యార్థులు ఫలితాలు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని మండల విద్యాధికారి ఎస్.కె సలీం షరీఫ్ కోరారు. శనివారం కోదాడ పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడినారు. విద్యార్థులను తల్లిదండ్రులు రోజు పాఠశాలకు పంపించే విధంగా సహకరించాలని, ప్రతిరోజు పాఠశాల కానీ వస్తున్న వస్తున్నారా లేదా అని తల్లిదండ్రులు సమీక్షించుకోవాలన్నారు. పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో మంచినీటి వసతి, మరుగుదొడ్ల వసతి, మధ్యాహ్న భోజనం మంచిగా ఉండేలా ఉపాధ్యాయులు పాఠశాల కమిటీలు కృషి చేయాలని సూచించారు. ప్రతినెల మూడవ శనివారం తల్లిదండ్రులు సమావేశానికి హాజరు కావాలని, ఇంటిదగ్గర విద్యార్థులను తల్లిదండ్రులు చదివించడానికి శ్రద్ధ వహించాలని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయులు కోరారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు లింగయ్య, రామకృష్ణ, పూర్ణచంద్రరావు, బడుగుల సైదులు, జానకి రామ్, పాండు రంగయ్య, వీర బ్రహ్మచారి, వేణు, నరసయ్య, ముక్తర్, హేమలత, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

## దివిస్ కంపెనీ సహకారం అభినందనీయం

### రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దివిస్ కంపెనీ సహకారం ఎంతో అభినందనీయం అని రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని రత్తిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దివిస్ కంపెనీ సహకారంతో విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసినారు.అనంతరం ఏర్పాటు చేసిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి  చొరవతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా స్కూల్‌లో వాష్ ఏరియా, సంపు, బిల్డింగ్‌లకు ఎయిర్ కోటింగ్, నూతన మోటార్, బాత్ రూమ్‌లలో మరమ్మతులు చేయించడం జరిగిందని తెలిపారు.అందుకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా తల్లి దండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా రత్తిపల్లి గ్రామానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, ఉపాధ్యాయురాలు ఆయేషా, విధ్యకమిటి మాజీ చైర్మన్ గాదె నరసింహ, పేరెంట్స్ కమిటీ సభ్యులు రాసమల్ల వెంకన్న, పుణ్ణం కిషోర్, గాదె శివరాజ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు ఋణ మాఫీ ఒక చరిత్రాత్మకం

### టిపీసీసీ సోషల్ మీడియా

### మునుగోడు మండల కో ఆర్డినేటర్ పగిల్ల చింటు



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ముందే రైతు ఋణ మాఫీ చేయడం ఒక చరిత్రాత్మకం నిర్ణయమని టిపీసీసీ సోషల్ మీడియా మునుగోడు మండల కో ఆర్డినేటర్ పగిల్ల చింటు అన్నారు.శనివారం మండల కేంద్రము ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జూలై 18 చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు సంక్షేమ దిశగా రైతన్నలకు ఋణ మాఫీ పథకాన్ని వర్తింపచేశారన్నారు. రైతులు తమ వ్యవసాయ పెట్టుబడుల కోసం పంట ఋణ మాఫీనీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికి మేలు జరిగే విదంగా ప్రజా ప్రభుత్వం అమలు అవుతుందన్నారు.భారత దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు 2 లక్షలు రూపాయల ఋణ మాఫిలో భాగంగా లక్ష లోపు రుణమాఫీ మొదటి విడతగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమన్నారు.

## ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### – జాల మల్లేష్



చౌటుప్పల్  మేజర్‌న్యూస్ః తెలంగాన రైతులకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణరాష్ట్ర ముక్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్ నాయకులు జాల మల్లేష్ అన్నారు. శనివారం మండల పరిదిలోని ఆరెగూడెం గ్రామములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా మాటలాడుతు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రేస్ ప్రభుత్వం రుణమాఫీ చేసినదని తెల్పారు.దే రైతుల పక్షపాతికి నిదర్శనం అని తెల్పారు.రాబోయో రోజులలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదవానికి న్యాయం జరగాలంటే అది కేవలం కాంగ్రేస్ ప్రభుత్వతోనే సాధ్యం అని తెల్పారు.అధికారంలోకి వచ్చి కేవలం ఏడు నెలలు మాత్రమే అయినప్పటికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలనను కొనసాగిస్తున్నారని తెల్పారు.ఈ కార్యక్రమములో కాంగ్రేస్ పార్టీ గ్రామ శాక అధ్యక్షులు కొంతం వెంకట్‌రెడ్డి,మాజీ వార్డు సభ్యులు మునగాల శివాజీ రెడ్డి,నాయకులు మారసాల శ్రీకాంత్,ఎన్నపల్లి ముత్తిరెడ్డి,ఎన్నపల్లి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## అనాధశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు

అనంతగిరి,మేజర్‌న్యూస్:మండల కేంద్రానికి చెందిన దేవాదాయ శాఖ మాజీ ఛైర్మన్ గోళ్ళ వీర బాబు కుమార్తే గోళ్ళ పూజిత పుట్టినరోజు సంధర్బంగా కోదాడ పట్టణంలోని ఆమ్మా నాన్న అనాధ ఆశ్రమం లో వేడుకలు నిర్వహించారు.ఈ సంధర్బంగా పిల్లలకు ఆన్నదానం నిర్వహించారు.ఈ సంధర్బంగా వీర బాబు మాట్లాడుతూ వేడుకల పేరు తో వృధాగా డబ్బులు ఖర్చులు చేసేదాని కంటే అనాధలకు అన్నదానం చేయడం అభినందన నీయం అన్నారు.ఈకార్యక్రమం లో ఆశ్రమ నిర్వాహకులు శనగల రాధాకృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యతోపాటు పోటీతత్వాన్ని పెంచడం కోసమే

## స్కూల్ లీడర్ల నియామకం



చండూర్, మేజర్‌న్యూస్ : స్థానిక మరియా నికేతన్ ఇం.మీ స్కూల్లో శనివారం రోజున విద్యార్థినీ విద్యార్థులో విద్యతోపాటు పోటీ తత్వాన్ని పెంచడం కోసమే స్కూల్ లీడర్ల నియామకం జరుగిందని, అలాగే విద్యార్థులో ఓటింగ్ పద్దతిలో ఎస్పీఎల్, ఎఎస్‌పిఎల్ స్పోర్ట్స్ లీడర్, హెల్త్, ఎడ్యుకేషన్, డిసిప్లేన్, గ్రూప్ లీడర్స్, క్లాస్ 1,2 లీడర్స్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరస్పాండెంట్ సిస్టర్, బలశౌరి ముత్తు పాల్గొని వారు మాట్లాడుతూ లీడర్లుగా ఎంపికైన విద్యార్థులందరికీ లీడర్స్ బ్యాడ్జలని అందజేసి వారిని అభినందించారు. లీడర్స్ అందరితో ప్రమాణ స్వీకారం చేయించి వారు వారి యొక్క విధి, బాధ్యతలను సక్రమంగా క్రమశిక్షణతో నిర్వహించాలని వారికి బాధ్యతలు అప్పగించడం జరిగింది. అలాగే స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన ఎంపికైన లీడర్స్‌ని అభినందించి విద్యార్థులకి నాయకత్వ లక్షణాలు, కలిగి ఉండి అన్ని విధాలుగా పోటీ పడుతూ ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ జసింత, సిస్టర్ హస్పీన, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## బీజేపీలో చేరిన అన్నెపరి యాదగిరి



చండూర్, మేజర్‌న్యూస్ : గతంలో బిజెపిలో పనిచేసి శాసనసభ ఎన్నికల ముందు బిఆర్ఎస్‌లో చేరిన అన్నెపర్తి యాదగిరి తిరగి బిజెపిలో చేరారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా బిజెపి కండువా కప్పుకుని సొంత గూటికి చేరారు. అనంతరం అన్నెపర్తి యాదగిరి మాట్లాడుతూ కాషాయ భావాజాలాన్ని నింపుకుని బిజెపిలో పనిచేసని వాళ్లు ఏ పార్టీలో చేరినా ఇమడలేరని అతితక్కువ కాలంలోనే తెలిసిందని, తిరిగి మళ్లీ బీజేపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. బిజెపి సిద్దాంతం ప్రకారం పార్టీ అధినాయకత్వం సూచనలమేరకు పార్టీ అభివృద్ధికోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానన్నారు. ఆయనతో పాటు యువ నాయకులు వేముల పవన్ కూడా బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పోతెపాక సాంబయ్య, యస్‌సి మోర్చా జిల్లా అధ్యక్షులు పెరిక మునికుమార్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సోమ శంకర్, అసెంబ్లీ కో కన్వీనర్ మాదగోని స్వామి, మున్సిపల్ అధ్యక్షులు దోట శివ, సోమ రాజు పాల్గొన్నారు.

## కల్వర్టును పరిశీలించిన ఎమ్మెల్యే

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో రోడ్డు విస్తరణలో భాగంగా వరద నీరు వెళ్లుటకు నిర్మిస్తున్న కల్వర్టును శనివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరితగతిన నాణ్యతతో కల్వర్టు నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. ఇట్టి నిర్మాణం పూర్తి చేయడం వలన వరద నీరు మోరీ ద్వారా చెరువులోకి వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, లక్ష్మీ నర్సింహారెడ్డి, అవిలుమల్లు, బయ్యని రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# దేశంలో మహిళలకు రక్షణ కరువైంది

## పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ

## కోదాడలో పిఓడబ్ల్యూ జిల్లా ఏడవ మహాసభ




కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళకు రక్షణ కరువైందని, లైంగిక వేధింపులు, హత్యలు, హత్యాచారాలు, గృహ హింస మరింత పెరిగాయని పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ అన్నారు. కోదాడలోనీ లాల్ బంగ్లాలో శనివారం జరిగిన ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) సూర్యాపేట జిల్లా 7వ మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఇటీవల కాలంలో మహిళ హక్కుల కోసం పోరాడి అమరత్వం చెందిన అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. మహాసభకు ముందు పిఓడబ్ల్యు జెండాను ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు రామలింగమ్మ ఎగరవేశారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు జి.ఝాన్సీ మాట్లాడుతూ స్త్రీ పురుష సమానత్వం కోసం, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమ భాగస్వామ్యం కోసం గత అర్ధ శతాబ్దంలో పిఓడబ్ల్యూ అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టాల కోసం వాటి అమలు కోసం పిఓడబ్లు బలమైన పోరాటాలు చేసిందని తెలియజేశారు. పేరుకు మహిళలకు 33 శాతం పార్లమెంటులో చట్టం చేసిన అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా మల్లయోధుల పై బిజెపి ఎంపీ బ్రీజ్ భూషణ్ వేధింపులకు పాల్పడ్డారు. లైంగిక వేధింపుల చట్టం ఉన్నప్పటికీ అతనిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదని ఆ చట్ట అమలు కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బిల్కిస్ భానుపై సామూహిక హత్యాచారం, హత్యకు పాల్పడిన వారిని విడుదల చేసి పరోక్షంగా బిజెపి పార్టీ సన్మానించిందని విమర్శించారు. దేశంలో ఈ ఘటనలతో మహిళల పట్ల బిజెపి ప్రభుత్వ వైఖరి స్పష్టమైనది అన్నారు. మరొకవైపున భారత రాజ్యాంగ విరుద్ధంగా సి ఏ ఏ, ఎన్ ఆర్ సి, పౌర చట్టాలను తీసుకువచ్చి మత ఉన్మాదంతో వ్యవహరించిందని విమర్శించారు. ఒకే దేశం, ఒకే మతం, ఒకే జాతి పేరుతో భిన్నజాతుల, మతాల సమూహారమైన భారత జాతీయతకు స్ఫూర్తికి భిన్నంగా బిజెపి పార్టీ వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి మహిళలపై మనువాదన్ని ఒక్కొక్కటిగా వారి హక్కులను హరిస్తూ అణిచివేస్తుందని దుయ్యబట్టారు. పితృ స్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూనే నేడు తమ హక్కుల కోసం, భూమి కోసం, ఈ దేశ విముక్తి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కామ్రేడ్ రామలింగమ్మ పీ.లక్ష్మి, వాణిశ్రీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంబిఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ, మేకల రాజేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సుజాత, బయ్య జయమ్మ, పోలే బోయిన ఐలమ్మ, పి.లక్ష్మి, శాంతమ్మ, గంట కావ్య, సైదమ్మ, ఖాత లింగమ్మ, సామ ఉపేంద్ర, జయసుధ, సంపూర్ణ, వి.సంతోష తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమా దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

మోత్కూర్, మేజర్‌న్యూస్ ః మోత్కూర్ మండల పరిధిలోని రైతు భీమా 2024కు గాను దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైనదని వ్యవసాయ అధికారి కె స్వప్న శనివారం తెలిపారు. 28 జూన్ 2024 వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన వారు తహశీల్దార్ డిజిటల్ సంతకం అయి 18 నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన రైతు సోదరులు రైతు భీమాకి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతు భీమాకు ధరఖాస్తు చేసుకోవడానికి బీమా దరఖాస్తు పత్రం, పట్టాదాస్ యొక్క భూమి పాస్‌పుస్తకం జీరాక్స్, పట్టాదారు ఆధార్‌కార్డు జీరాక్స్, నామిని ఆధార్ కార్డ్ జీరాక్స్‌లతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఆగస్టు 4 వరకు సమర్పించాలన్నారు. పట్టాదారు మాత్రమే స్వయంగా వచ్చి రైతు వేదికలో దరఖాస్తు సమర్పించాలని కోరారు. వివరాలకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు.

# స్వర్ణగిరిలో స్వామి వారికి సువర్ణ కుంభ తీర్ధ కార్యక్రమము



భువనగిరి మేజర్‌న్యూస్ఃస్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఉదయం 5 గంటలకు వేద పండితులు సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కోల్పినారు. సుప్రభాత సేవ అనంతరం లక్ష్మి అమ్మవారు కొలువై ఉన్న గో పృష్ట దర్శనాన్ని కి భక్తులు చేరుకుని దర్శించుకున్నారు. ఉదయం 6 గంటలకు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సువర్ణ కుంభ తీర్ధ కార్యక్రమమును అర్చకులు వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని మాడవీధుల ప్రదక్షిణతో అర్చకులు మేళ తాళాల మధ్య స్వామి వారికి పులరకాల పూలదండలతో తోమాల సేవను నిర్వహించారు. ఉదయం 7 గంటలకు వేయి నామాలను పఠిస్తూ స్వర్ణగిరీశునికి వేద పండితులు సహస్రనామార్చన నిర్వహించారు. ప్రతి శనివారం జరిగే స్వామి ఆర్జిత సేవలో భాగంగా స్వామి వారికి వసంతోత్సవ సేవను, అబిషేకంను నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే స్వర్ణగిరీశుని నిత్యకళ్యాణం అత్యంత వైభవోత్సవ మండపంలో వేవ మంత్రోచ్చారణల మధ్య అంగరంగవైభంగా నిర్వహించారు. శనివారం అన్న ప్రసాద వితరణలో సుమారుగా 3వేల మంది స్వీకరించారు. సాయంకాలం 5.30నుండి 6.30 గంటల మధ్య స్వామి వారికి సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు.

# మూసీ కాలుష్య నివారణకు ప్రత్యామ్నాయాలు అమలు చేయాలి

## – సారంపల్లి మల్లారెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ ః మూసీ కాలుష్యంతో భువనగిరి, సూర్యపేట, నల్లగొండ జిల్లాలలో లక్షలాది ఎకరాలలో పంటలు కలుష్యతం అవుతున్నాయని, ప్రజల అర్యోగం దెబ్బతింటుందని, కాలుష్య నివారణకు ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని ఆఖిల భారత కిసాన్ సంఘం జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో నరసింహ,మేక ఆశోక్ రెడ్డి ఆధ్యక్షతన నిర్వహించిన చర్చా గోష్టిలో ముఖ్య అతిధిగా మల్లారెడ్డి పాల్గోని మాటలాడుతు మూసీ కాలుష్య నీటితో పంటలు పండించడం వలన ప్రజలకు రకరకాల రోగాలు,జీవరాశులకు అంతుచిక్కని జబ్బులు వస్తున్నాయని,గత ప్రభుత్వాలు బడ్జేట్‌లో నిధులు కేటాయిస్తున్నప్పటికి,ప్రభుత్వాలు ప్రచారాలు చేస్తున్నప్పటికి కాలుష్యం నుండి కాపాడలేకపోతున్నారని తెల్పారు. హైద్రాబాద్ జనాభ రోజు రోజుకి పెరుగుతున్నప్పటికి,హైద్రాబాద్ శివారు ప్రాంతాలలో రసాయనిక పరిశ్రమలు, సింధటిక్ పరిశ్రమలు పెద్ద ఎత్తున్న నిర్మాణం చేస్తున్నారని తెల్పారు. నిధులు కేటాయిస్తున్న నివారణ చర్యలు చేపట్టినట్టు చర్యలు కన్పించడం లేదని అన్నారు. ఇంగ్లాడ్‌లోని ఈతేమ్స్ నది మాదిరిగా చర్యలు చేపడుతామని చెప్పిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అని తెల్పారు. మూసీ ఆదారిత సాగు అవుతున్న పంటలకు బస్వాపురం ప్రాజెక్ట్ కు గొదావరి జలాలను ఉదయ సముద్రం నుండి కృష్ణా జలాలను ప్రత్యామ్నాయంగా నీనిటి అందించాలని కోరారు. మూసీలో రోజుకు 1650మిలియన్‌ల నీటిని వదులుతుండగా 700మిలియన్ నీటిని మాత్రమే శుద్ధి చేస్తున్నారని తెల్పారు. శుద్ధి చేసిన నీటిని కూడ మరల మూసీ నీటిలో కలుపడంతో మరల కాలుష్యంగా మారుతున్నాయని తెల్పారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహ్గర్ మాటలాడుతు మూసీ నివారణకు సిపిఎం ఆద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసిన ఫలితం శూన్యంగానే ఉన్నదని, అధికారులలో, ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని అన్నారు. భవిష్యత్‌లో దశల వారిగా ప్రజలతో మరియు రైతులతో కలసి కృష్ణా,గోదావరి జలాల సాధనకై సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో సిపిఎం రాష్ట్ర కమీటి సభ్యులు బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరు బాలరాజు,కల్లూరి మల్లేశం,దాసరి పాండు,సామాజిక వేత్త చెన్నయ్య,బట్టు రామచంద్రయ్య,నాయకులు సిర్పంగి స్వామి,దయ్యాల నరసింహ,మాయ కృష్ణ,పెంటయ్య,వెంకటేశ్,బొలగాని జయరాములు,వనం ఉపేందర్,ఈర్లపల్లి ముత్యాలు,లావుడ్య రాజు,గంటెపాక శివ,అంజయ్య తదితరులు పాల్గోన్నారు.

# ఎస్సీ వార్డెన్ రమ్యను బదిలీ చేయండి

## శివ కుమార్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : షెడ్యూల్ కులముల సంక్షేమ వసతి గృహము (ఏ) కాలేజ్ మహిళా హాస్టల్ నల్గొండ లోకల్ వార్డెన్‌గా పనిచేస్తున్నటువంటి ఎస్.రమ్య సుధా విధులు నిర్వహిస్తుంది ప్రభుత్వ ఉత్తర్ల ప్రకారం బదిలీ కావాల్సి ఉన్నందున బదిలీ కాకుండా టీఎన్జీవోస్ నల్గొండ శాఖలో జిల్లాలో ఒక పదవిని అడ్డుపెట్టుకొని కదలకుండా నలగొండలో లోకల్ 12 సంవత్సరాలుగా ఒకే స్థానంలో పనిచేస్తూ జిల్లా శాఖ పదవిని అడ్డుపెట్టుకొని బదిలీ జరగకుండా నిలుపుదల చేసుకున్నది. ఇది చట్ట విరుద్ధం కేవలం సంఘం జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శికి ఇరువురికి మాత్రమే ఉండడానికి అవకాశం ఉంటుంది ఆరు సంవత్సరాలు దాటితే ఎవరైనా టీఎన్జీవోస్ నాయకులు అయిన సభ్యులైన తప్పక బదిలీ కావాల్సిందే వార్డెన్ ఎస్ రమ్య సుధ లిస్టులో స్పాస్ కూడా చూపించి సంఘ సభ్యత అడ్డుపెట్టుకొని నల్గొండలో ఉన్న చోటే ఉండడానికి ప్రయత్నిస్తుంది ఆమె స్పోజ్ కోట చూపించింది కావున ఆమె భర్త నల్గొండ జిల్లా పరిధిలో పనిచేస్తూ ఉంటే ఆ ప్రాంతానికి వెళ్లవలసి ఉంది అలా వెళ్లకుండా ప్రస్తుతం పని చేస్తున్న అదే స్థానంలో లోకల్ కాలేజ్ హాస్టల్ పనిచేయడం చట్ట విరుద్ధం ఈమధ్య రెండు సంవత్సరాల కాలంలోనే ఆమె భర్త పౌస్ కోట చూపించి కనగల్ మండలంలో స్కూల్‌కి రావడం జరిగింది. ఆమె భర్త పౌసే కోట ఉపయోగించుకున్నందున మరల 2 సారి స్పౌజ్ కోట ఉపయోగించుకోవడానికి అవకాశం లేనందున టిఎన్జి తరఫున తప్పుడు సర్టిఫికెట్ ఉపయోగించి గత 12 సంవత్సరాలుగా పనిచేస్తున్న చోట మరలా ఉండేందుకు వార్డెన్ ఎస్ రమ్య సుధా ప్రయత్నిస్తున్నారు ఒకే చోట ఎక్కువ రోజులు పనిచేయడం వలన అవినీతికి పాల్పడంతో పాటు విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. గతంలోనే టీఎన్జీవో స్పౌజ్ కోట రెండుసార్లు వినియోగించుకుంది కావున వెంటనే బదిలీ చేయాలి ప్రభుత్వం ఈ రెండు రోజుల క్రితం హైదరాబాదులో షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయం ట్రాన్స్ఫర్ కౌన్సిలింగ్లో నల్గొండ జిల్లాలో 47 మంది వార్డెన్స్ ఉంటే 46 మందిని ట్రాన్స్ఫర్స్ బదిలీ కల్పించి నందున వారితో సమానంగా ఈమెని కూడా 12 సంవత్సరాల లాంగ్ స్టాండ్ అయినందున బదిలీ చేసి సమాన న్యాయం చేయాలని కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పి ప్రభుత్వ ఉత్తర్ల ప్రకారం వార్డెన్ ఎస్ రమ్య సుధా వార్డెన్‌ని బదిలీ చేయవలసిందిగా మనవి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా ధనావత్ అజయ్, కుమార్ జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న పాల్గొన్నారు.

# సెమీ రెసిడెన్సీయల్ స్కూల్స్‌ను స్వాగతం

## యూ.టి.యఫ్. పెర్మల్లా వెంకటేష్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : అంగన్‌వాడీలను ప్లేస్కూల్స్‌గా మార్చి మూడవ తరగతి వరకు నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదన సరైంది కాదని, విరమించుకోవాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది. అంగన్ వాడీలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తల్లిదండ్రులు గుర్తించటం లేదని కనుక 1,2,3 తరగతులను అంగన్ వాడీలకు అప్పగించటం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేతకే దోహదపడుతుందని టిఎస్ యుటిఎఫ్ అభిప్రాయపడుతున్నది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశండిమాండ్ చేశారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్‌గా మార్చాలనే ప్రతిపాదన ఆహ్వానించతగినదని, ఎంపిక చేసిన పాఠశాలల్లో తరగతికొక టీచరు, సబ్జక్టుకొక టీచరు, ప్రధానోపాధ్యాయులు, తగినంత బోధనేతర సిబ్బంది పాఠశాలలో ఉండేలా చూడాలని టిఎస్ యుటిఎఫ్ సూచించింది.

# వినోదం కోసం వచ్చే ప్రేక్షకులకు అన్న సౌకర్యాలు కల్పించాలి

## ఆల్వాల్ శ్రీ లక్ష్మి కళా మందిర్ డిటియస్ టాకీస్‌లో తనిఖీలు నిర్వహించిన ఉప కమిషనర్




ఆల్వాల్, మేజర్ న్యూస్ : చలన చిత్రాలను చూచి వినోదం పొందెందుకు టాకీస్ లకు వచ్చే ప్రేక్షకులకు వినోదన్ని పంచేందుకు ప్రభుత్వ నియమ, నిబంధనలను పాటిస్తూ అన్ని సౌకర్యాలను కల్పించాలని ఆల్వాల్ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి యాజమాన్యానికి సూచించారు.జి హెచ్ ఎమ్ సి., కమిషనర్ ఆదేశాల మేరకు ఆయన అధికారులతో కలసి శనివారం ఉదయం ఆల్వాల్ లో ఉన్న ఏకైక థియేటర్ శ్రీ లక్ష్మి కలామందిర్ ను తనిఖీ చేశారు.నిబంధసనలను పాటించని సినిమా టాకీస్ లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు , తీసుకోవడమే కాక సినిమా టాకీస్ ను సిజ్ చేసే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం ఆక్రమిత స్థలం పార్కింగ్ కు బోర్డ ఏర్పాటు,ఆహారం కేంద్రాలు, అనుకోకుండా అగ్ని ప్రమాదం సంబవించినవుడు ఉపయోగించేందుకు ఫైర్ సేఫ్టీ పరికరాల ఏర్పాటు.,భవనానికి అనుమతి, ఆస్తి పన్నులు, పిర్యాదులకు బాక్స్ ఏర్పాటు, పరిశుభ్రంగా మూత్ర శాలలు మరుగుదొడ్ల ఏర్పాటు,వంటి అంశాలను పరిగణలోకి తీసుకోని ప్రత్యక్షంగా, పత్రాల ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ. సి. పి., సాంబయ్య, ఏ. ఎమ్. సి. నర్సిహ్మా రెడ్డి, సూపరింటెండెంట్ స్వామి, ఫుడ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి కాంత్, పట్టణ ప్రణాళికా విభాగం అధికారి రాజేందర్ గౌడ్, ఎస్. ఎస్. ప్రభాకర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేయాలి

## పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు



సైఫాబా ద్/మేజర్ న్యూస్ : లంగాణ రాష్ట్ర సాధన లో అత్యంత కీలకమైన పాత్ర పోషించిన, రాష్ట్ర జనాభాలో 23శాతం ఉన్న దలితులకు ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేయాలని, అందులో నేటి వరకు రాజకీయ అధికారం పొందని ఎస్సీ కులాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, మాల మహనాడుజాతీయ అద్యక్షుడు పబ్బతి శ్రీ కృాఎష్ణ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అమరుల స్తూపం వద్ద ఆయన మాట్లాడుతూ, గతంలో గిరిజన గ్రామ పంచాయతీల మాదిరిగా ఎస్సీల కు గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేస్తే రాజకీయ అవగాహన పెరుగుతుందని వారి సమస్యల పట్ల వాళ్లకు పరిపూర్ణమైన ఆవగాహన ఉండటం వల్ల దలిత ప్రజలు అన్ని రకాలుగా అభివృాఎద్ధి చెందే అవకాశాలు రాజంగ పరంగా ఉంటాయని. ఇదే విషయం గతంలో మాల మహనాడు హైదరాబాద్ లో అనేక పోరాటాలు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పని సరిగా దలిత గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేయాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందని, అదే సమ్మయంలో మాలల జనాభాను తక్కువ చూపించే కుట్ర జరుగుతున్నదని మాలమహనాడు అనుమానం వ్యక్తం చేస్తుందన్నారు ఈ వియషంలో ప్రభుత్వం నిష్పాక్షికంగా కుల గణన చేయాలని జాతీయ్ మాల మహానాడు డిమాండ్చేస్తోందని శ్రీ కృాఎష్ణ విజ్ఞప్తి చేశారు.

# నాట్యగురు అంజుబాబుకు అమెరికన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్



ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : ప్రముఖ కథక్ నాట్య గురు, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు ఎర్రంశెట్టి అంజుబాబుకు అమెరికన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. గత ఐదు దశాబ్దాలుగా కథక్ నాట్యంలో చేస్తున్న విశేష సేవలను గుర్తించి అమెరికా మేరీల్యాండ్ లోని సౌత్ వెస్ట్రన్ అమెరికన్ యూనివర్సిటీ 2023వ సంవత్సరానికి భారతదేశం నుంచి అంజుబాబును ఎంపిక చేసింది. ఈ మేరకు శనివారం ఆ యూనివర్సిటీ ట్రస్టీ డాక్టర్ ఎల్విస్ విలియం నుంచి ఉత్తర్వులు అందినట్లు అంజుబాబు తెలిపారు. ఈ నెల 24న ఢిల్లీలో జరగనున్న ప్రత్యేక కాన్వకేషన్ లో ఆయనకు గౌరవ డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేయనున్నారు. గత ఏడాది ముంబై లో బిగ్ బి అమితాబ్ బచ్చన్ కు ప్రదానం చేశారు. ఉత్తరాది శాస్త్రీయ కథక్ నాట్యాన్ని దక్షణాది రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రాచుర్యం కల్పించిన తొలి నాట్యగురువుగా అంజుబాబు ప్రసిద్ధి పొందారు. గత 37 ఏళ్ళుగా ప్రతి యేటా అంతర్జాతీయ నృాఎత్య దినోత్సవం రోజున హైదరాబాద్ లో జాతీయ స్థాయి కళాకారులతో నృాఎత్యోత్సవాలు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన శిష్యులు వివిధ దేశాల్లో స్థిరపడి ప్రదర్శనలు ఇస్తున్నారు. అమెరికా, లండన్, మలేషియా, సింగపూర్ తదితర దేశాల్లో కథక్ శిక్షణా శిబిరాలు నిర్వహించి ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు అందుకున్నారు. అమెరికా యూనివర్సిటీ తనను గుర్తించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు అంజుబాబు సంతోషం వ్యక్తం చేశారు.

# నేడు సాయిబాబా క్షీరాభిషేకం



శ్రీ షిరిడి సాయిబాబా మందిరం (సికింద్రాబాద్)లో ఈనెల 21న శ్రీసాయిబాబా క్షీరాభిషేకం నిర్వహిస్తున్నారను. అన్నదానం కూడా ఉంటుందని మందిరం నిర్వాహకులు తెలిపారు. మహేశ్వరరావు,విద్యలక్ష్మి, శ్రీనివాసరావు, అమరజ్యోతి శ్రీసాయిబాబా క్షీరాభిషేకం నిర్వహిస్తారు. 25న రక్తదానం కార్యక్రమంలో రక్తదాతలు పాల్గొనాలని ఆలయ మేనేజింగ్ కమిటీ ఓ ప్రకటనలో తెలిపారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# ఐఐటీ జామ్‌లో ప్రతిభ చాటిన గీతం విద్యార్థిని రీతి దత్తా



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి : హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని బీఎస్సీ స్టాటిస్టిక్స్ విద్యార్థిని రీతి దత్తా చౌధురి ఎమ్మెస్సీలో ప్రవేశం కోసం నిర్వహించిన ఐఐటీ జాయింట్ అడ్మిషన్ టెస్ట్ లో 333 అఖిల భారత ర్యాంక్ సాధించింది. దీనితోపాటు,సీయూఈటీ పీజీ పరీక్షలో కూడా ఆమె ప్రతిభ కనబరిచి, మనదేశంలోని అనేక ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలలో ప్రవేశానికి మార్గం సుగమం చేసింది. రీతి యొక్క అత్యుత్తమ ప్రదర్శన హైదరాబాద్ విశ్వవిద్యాలయం (15వ ర్యాంకు), బనారస్ హిందూ విశ్వవిద్యాలయం,పాండిచ్చేరి విశ్వవిద్యాలయం (10వ ర్యాంకు), తమిళనాడు లోని కేంద్రీయ విశ్వవిద్యాలయం (1వ) ర్యాంకు)తో సహా అగ్రశ్రేణి సంస్థలలో ఆమెకు సీట్లను సంపాదించి పెట్టింది. ఇది ఆమె విద్యా నైపుణ్యాన్ని ఎత్తిచూపడమే గాక, స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితశాస్త్ర విభాగం అందిస్తున్న అత్యుత్తము విద్యకు కూడా నిదర్శనంగా నిలుస్తోంది. గీతం విశ్వవిద్యాలయంలోని అధ్యాపకుల నుంచి తనకు లభించిన అమూల్య ముద్దతు, మార్గదర్శకత్వానికి రీతి దత్తా కృాఎతజ్ఞతలు తెలియజేశారు. 'నా' ఆధ్యాపకుల తిరుగులేని ముద్దతు, మార్గదర్శనం లేకుండా ఈ విజయం సాధ్యం కాదు. వారి అంకితభావం, ప్రోత్సాహం నా విద్యా ప్రయాణానికి మూలస్తంభంగా ఉన్నాయి. నా లక్ష్యాల కోసం శ్రద్ధగా పనిచేయడానికి నాకు శక్తినిస్తాయని ఆమె పేర్కొన్నారు. మంచి ర్యాంకు సాధించిన రీతి దత్తాను గీతం ఉన్నతాధికారులు, అధ్యాపకులు, సహచర విద్యార్థులు ప్రశసించారు.

# విజేత




సుమన్ ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో డ్యాన్స్ మ్యూజిక్ పోటీలు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉద్యోగసంఘాలనేత, తెలంగాణఉద్యమకారుడు పద్మాచారి హాజరై విజేతలను అభినందించారు. **–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

### ఇండియన్ ఆయిల్ జైలు ఖైదీలు, జువెనైల్ కోసం ప్రిజన్ టు ప్రైడ్ దశ 8, నయీ దిశా - స్మైల్ ఫర్ జువెనైల్ ఫేజ్ 5 ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఖైదీలు, బాల నేరస్తులలో పరివర్తన ప్రయత్నంలో భాగంగా ఇండియన్ ఆయిల్ 'పరివర్తన్ – ప్రిజన్ టు ప్రైడ్' ఎనిమిదో దశను, 'నయీ దిశ – స్మైల్' ఐదో దశను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య మాట్లాడుతూ ఈ దశలో ఇండియన్ ఆయిల్ 22 జైళ్లు, జువైనల్ హోమ్లలో వెయ్యి మందికి పైగా వ్యక్తుల జీవితాలను స్పృాఎశించనున్నామని తెలిపారు. ఈ రోల్ అవుట్తో ఇండియన్ ఆయిల్ 23 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలలో 15 మహిళా బాల్య కేంద్రాలతో సహా 150 సంస్థలలో 7300 మంది ఖైదీలు, బాల్య జీవితాల్లో స్పోర్ట్స్ కోచింగ్, పరికరాలను అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. 'పరివర్తన్', 'నయీ దిశ' ద్వారా కొత్త జీవితంలోనికి అడుగు పెట్టేందుకు ఖైదీలకు రెండో అవకాశాన్ని అందించడానికి క్రీడలను సద్వినియోగం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రయత్నాలు ఇండియన్ ఆయిల్ 'నేషన్ ఫస్ట్'కు ఉదాహరణగా ఉన్నాయన్నారు. ఇండియన్ ఆయిల్ 'ఉమీద్ – ఏ హోప్' ప్రాజెక్ట్ ద్వారా ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. రాష్ట్ర జైళ్ల శాఖల సహకారంతో ఇప్పటికే 53 ఇంధన స్టేషన్లను ప్రస్తుత, మాజీ ఖైదీలచే నిర్వహించబడుతున్నామని తెలిపారు. 2023లో చికాగోలో జరిగిన చెస్ ఫర్ ఫ్రీడమ్ కాన్ఫరెన్స్లో వరల్డ్ చెస్ ఫెడరేషన్ కూడా దీనిని గుర్తించింది. ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్యకు ప్రపంచ చెస్ సమాఖ్య 'ఫ్రెండ్ ఆఫ్ ఫిడే' అనే ప్రతిష్టాత్మక బిరుదును అందించింది. ఈ అవార్డు భారతదేశంలో సామాజిక పరివర్తనకు సాధనంగా చెస్ ఫర్ ఫ్రీడమ్ ప్రోగ్రామ్, క్రీడలను ప్రోత్సహించడంలో ఇండియన్ ఆయిల్ విలువైన




సహకారాన్ని గుర్తిస్తుంది. పరివర్తన్–ప్రైజన్ టు ప్రైడ్ కార్యక్రమం ఆగస్టు 15, 2021న ప్రారంభించబడింది. అయితే, మొదటి దశ నయీ దిశ – స్మైల్ ఫర్ జువెనైల్ జనవరి 26, 2023న ప్రవేశపెట్టబడింది.



గత ప్రభుత్వం పేదల పక్షాన నిలిచిందని గోలనాక కార్పొరేటర్ దూసరి లావణ్య గుర్తు చేశారు. శనివారం డివిజన్ లోని పలువురు హిందూ, ముస్లిం లబ్ది దారులకు ముఖ్య మంత్రి సహాయనిది నుండి అరిఫుద్దన్, మణెమ్మలకు వారి జబ్బుల కారంగా 60,వేల చొప్పున. మాజీ ఆర్ధిక మంత్రి టీ హరీష్ రావు చొరవతో అందుంచడం జరిగిందని. హైదరాబాద్,అంబర్ పేట,నియోజకవర్గం నాయకులు దూసరి శ్రీనివాస్ వెల్లడించారు.

# శాలిగౌరారం ప్రాజెక్టులోకి పోటెత్తిన వరద నీరు

## నిండు కుండలా వరద నీటితో రాచకాలువ, మూసీనది ఆయకట్టు అన్నదాతల్లో అంతులేని ఆనందం



శాలిగౌరారం మేజర్ న్యూస్ః హైదరాబాద్ ఎగువ ప్రాంతాల్లో గత కొని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శాలిగౌరారం ప్రాజెక్టులోకి రాచకాలువ ద్వారా భారీగా వరద నీరు వచ్చి చేరడంతో శాలిగౌరారం ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టులోకి నీరు భారీగా చేరడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటిని తీర ప్రాంతాన్ని శనివారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చాడ సురేష్ రెడ్డి పరిశీలించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండలం పల్లివాడ హెడ్ వర్క్ దగ్గర, షట్టర్ల వద్ద గడ్డి చెత్తచెదారాన్ని తొలగించాలని, అప్పుడే వరద నీరు సాఫీగా సాగుతుందన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు సిబ్బంది గమనించి తక్షణ చర్యలు చేపట్టాలని వరద నీరు చేరుతుందని, కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నిండుకుండలా రాచకాలువ ఉప్పొంగిపోతుందని తెలిపారు. వారం క్రితం వరకు చినుకు లేక పోసిన నారు ముదిరిపోయే పరిస్తితి వచ్చిందని, నాటు పూర్తిస్థాయిలో వేద్దామనుకున్నా నీరు సరిపడా లేదని, బోర్లు బావులు కింద కూడా సరిగా నీరు దొరకని పరిస్థితి ఉండడంతో వరి ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసి నది కూడా ప్రవహిస్తుండడంతో ఆయకట్టు అన్నదాతల్లో ఎనలేని సంతోషం వ్యక్తం అవుతుందని తెలిపారు.

# ఋణమాఫి జాబితాలో పేరు రాక ఆమోమయంలో రైతన్నలు

## 50 వేల నుండి 90 వేల మధ్య ఋణం తీసుక్ను వారికే పేరు లేని వైనం

## రైతు సదస్సుల్లో అభిప్రాయాలు గాలికేనా...

అనంతగిరి,మేజర్న్యూస్:లక్ష లోపు ఋణ మాఫి చేసాము రైతులు వేడుకలు జరుపుకోవాలని అధికారులు,ప్రభుత్వం చెపుతుంటే మరో వైపు రైతు ఋణ మాపి జాబితా లో పేరు రాక కొందరు రైతులు ఆయోమయం లో ఉన్నారు. వీరేమన్నా రెండు లక్షలకు పైగా ఋణం తీసుకున్నరా అంటే అదీ కాదు జాబితా లో పేరు లేని వారు 50 వేల నుండి 90 వేల మధ్య నే ఎక్కువగా ఉన్నారు. జాబితా లొ పేరు కోసం వాట్సాప్ గ్రూపు ల్లొ వెతుకుతున్నారు. ఈ విషయం లో ఎవరిని అడగాలో కూడా తెలియని పరిస్థితి ఉంది. అనంతగిరి మండలం లో జాబితా లో పేరు లేని రైతులు అదికంగా ఉన్నారు. మండలం లోని ఖానపురం కు చెందిన ఓ రైతు తన భార్య పేరు మీద 15 వేలు, తన పేరు మీద25 వేలు,కుమారుని పేరు మీద 10 వేలు ఋణం తీసుకున్నాడు. కాని వీరిముగ్గురి పేర్లు లిస్టులో లే వు. ఇదే గ్రామానికి చెందిన మరో మహిళా రైతు 25 వేలు ఋనం తీసుకుంది. అమే పేరు కూడా లిస్టులో లేక పోవడం తీ రైతులు గందర గోళం లో పడ్డారు. తమకు ఋణ మాఫి వరితంస్తుందా లేదా అని ఆందోళన చెందుతున్నారు. జాబితా లో పేరు లేని వారు ప్రతి గ్రామం లో 50 నుండి 100 మంది వరకు లక్ష లోపు ఋణాలు తీసుకున్న వారే. రైతు సదస్సులు పెట్టి రైతుల అభిప్రాయాలు మేరకు ఋణ మాఫి అంటే ఇదేనా అని ప్రశ్నిస్తున్నారు.



# లయన్స్ భవనంలో నేత్రదానంపై అవగాహన



నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః శనివారం నాడు లయన్స్ భవనంలో నేత్రదానంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి నల్గొండ పట్టణ, పరిసర గ్రామాల ప్రజలకు నేత్రదానంపై అవగాహన కల్పించుట కొరకు సమావేశం ఏర్పాటు చేయబడినది. ఈ సందర్భంగా లయన్స్క్లబ్ అధ్యక్షులు డాక్టర్ హరినాథ్ మాట్లాడుతూ నేత్రదానం చేయండి ఇద్దరు అందులకు చూపు ప్రసాదించండి అని కోరారు. లయన్స్క్లబ్ ఆఫ్ నల్గొండ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్నియల్ కలెక్షన్ సెంటర్ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమాచారం వెంటనే లయన్స్క్లబ్ ఆఫ్ నల్గొండ వారికి, ఐఎంఎ వారికి తెలియజేయవలసినదిగా కోరనైనది. ఈ సందర్భంగా ఐ బాల్ కలెక్షన్ కిట్టును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ హరినాత్, కార్యదర్శి పిచ్చయ్య నిమ్మల, కోశాధికారి శంకర్ రెడ్డి, మండడి అశోక్ రెడ్డి, గట్టుపల్లి రామకృష్ణ, చిలుకూరు సతీష్ కుమార్, డాక్టర్ పుల్లారావు డాక్టర్ అనిత రాణి డాక్టర్ అనూష, డాక్టర్ హితేష్ ,డాక్టర్ నితీష్, డాక్టర్ రాజేశ్వరి మొదలైన వారు పాల్గొన్నారు.

# మాజీ మున్సుబ్ రంగా రెడ్డి మృతి భాధాకరం

## శశిధర్ రెడ్డి



మునగాల,మేజర్న్యూస్:మండల పరిధి లోని నేలమర్రి కి చెందిన మాజీ మున్సుబ్ కన్మంతరెడ్డి రంగా రెడ్డి మృతి భాధాకరం అని కోదాడ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి అన్నారు. శనివారం రంగా రెడ్డి మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్,మాజీ జడ్పీటీసీ అజయ్ కుమార్,సీతారాములు,బి ం రెడ్డి,రవి, అలీ,లింగయ్య యుగంధర్ గౌడ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడే సంఘం పిఆర్టీయూ

నడిగూడేం,మేజర్న్యూస్:ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడే సంఘం పిఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సామినేని శ్రీనివాసరావు, కట్కూరీ మధు సూధన్ రెడ్డిలు అన్నారు. శనివారం నడిగూడేం మండలం తెల్లబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సభ్యత్వ నమోదు ను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొంపెల్లి గోపి రెడ్డి,ప్రధాన కార్యదర్శి బాణొతు నాగేశ్వరావులు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పప్పుల వీరబాబు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తీగల నరేష్,గెజిటెడ్ హెచ్ఎమ్ పద్మవతి, శ్రీనివాస్,ఉపేందర్,శారద సత్యనారాయణ,ఉపేందర్,కరుణ, నాగేశ్వరావు, కస్తూరి భా పాఠశాల ప్రత్యేక అధికారి వెంకట రమణఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ షరీఫ్తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు గడ్డం యలమంచమ్మ

## సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి

గరిడేపల్లి మేజర్ న్యూస్ః నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల సమస్యలపై ఎర్రజెండా నాయకత్వంలో పోరాడిన యోధురాలు కామ్రేడ్ గడ్డం యలమంచిమ్మ అని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ గడ్డం లక్ష్మీ నరసయ్య భార్య గడ్డం యలమంచమ్మ సంతాప సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాటి సాయుధ రైతాంగ పోరాటంలో తన భర్త గడ్డం లక్ష్మీనారాయణ ప్రత్యక్షంగ పాల్గొనగా ఆమె వెలిదండ గ్రామంలో ఆనాడు జరిగిన దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా గ్రామంలోని మహిళలను కూడగట్టి భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యద ర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పారేపల్లి శేఖర్ రావు, దుగ్గి బ్రహ్మం, జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, ధనియాకులు శ్రీకాంత్, ఎం, ముత్యాలు, సిహెచ్ నరసయ రిటైర్డ్ ఉపాధ్యాయులు బంగారయ్య, వెలిదండ శాఖ కార్యదర్శి కాశయ్య మండల కమిటీ సభ్యులు బోళ్ల అర్జున్ భిక్షం, నాయకులు వెంకటయ్య, నందిగామ సైదులు, మాజీ సర్పంచి రావులపెంట వెంకన్న, మల్లు నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన

మేళ్లచెరువు మేజర్న్యూస్ : మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృషి ఫౌండేషన్ చైర్మన్ పోశం నర్సిరెడ్డి, డైరెక్టర్ పోశం వీరారెడ్డి ఆదేశానుసారం మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దామెర్ల అంజి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన గుండెం సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు సంబంధిత వ్యాధులు, అనేక రకాల వ్యాధులు వస్తాయని దాని వాలన యువ వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, నారపరెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో అక్షరాభ్యాసం చేయించిన ఎంపీడీవో

నేరేడుచర్ల మేజర్ న్యూస్ః మండలంలోని దిర్శించర్ల గ్రామ అంగన్వాడీ కేంద్రం-2లో అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల ఎంపీడీవో సోమ సుందర్రెడ్డి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు. అంగన్వాడీలో విద్యతోపాటు ఆట పాటలు మంచి అలవాట్లు నేర్పిస్తారన్నారు. మంచి పౌష్టికాహారం అందిస్తారని, పిల్లలను అంగన్వాడీకి పంపాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమ, జిల్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సత్యనారాయణ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సంధ్యారాణి, నాగవాణి, అంగన్వాడీ టీచర్ వెంకటరమణ, అంగన్వాడీ ఆయా విజయలక్ష్మి, వివికె రాధిక, పెద్దలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# 30 నెలలు దాటిని పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలి

## అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మీ

నేరేడుచర్ల మేజర్ న్యూస్ః మండలంలోని పులగం బండ తండా, బోడదలదిన్నె గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో శనివారం అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ 30 నెలలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలన్నారు. పిల్లలకు తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం ఉంటుందన్నారు. పోషకాహారం, ఆటపాటలతో పిల్లలకు మనోవికాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, అంగన్వాడీ టీచర్, సంధ్యగోరి, ప్రైమరీ టీచర్ ఉషారాణి, ఏఎన్ఎంలు మమత, జానమ్మ, ఆశా వర్కర్ మాధవి, ఆయ కమిలి, తల్లిదండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ తంతులో మాంగళ్యధారణ చూపిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్య క్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ధర్మ దర్శనానికి రెండు గంటలు ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతోంది. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 15,43,717.

## అనుమతిలేకుండా విధులకు గైర్హాజరైన వ్యవసాయశాఖ పరిపాలనాధికారి

# అబ్దుల్ మన్నన్ సస్పెండ్

నల్గొండ జిల్లా బ్యూరో



ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా సెలవు సైతం పెట్టకుండా 3 రోజుల నుండి విధులకు గైర్హాజరవుతున్నందుకుగాను జిల్లా వ్యసాయ శాఖ కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న అబ్దుల్ మన్నన్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలె క్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను, రైతు రుణమాఫీకి సంబంధించి ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగాన్ని తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్‌ను పరిశీలన సందర్భంగా కార్యాలయ పరిపాలనాధికారి అబ్దుల్ మన్నన్ గడిచిన మూడు రోజులుగా విధులకు గైర్హాజరవుతున్నట్లు గుర్తించిన కలెక్టర్ వివరాలను అడుగగా ఎలాంటి సెలవు దరఖాస్తు చేసుకోలేదని, అలాగే సమాచారి సైతం ఇవ్వలేదని కార్యాలయ సిబ్బంది తెలపుగా దీనిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే అబ్దుల్ మన్నన్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. పనివేళలలో కార్యాలయంలో ఉండకపోయినా, ఎలాంటి సమాచారం లేకుండా, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయి నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఏ శాఖ ఉద్యోగులయిన వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.



# నాణ్యతతో కోర్టు భవన నిర్మాణ పనులు జరగాలి

## జిల్లా జడ్జి యస్.గోవర్ధన్ రెడ్డి



కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : కోదాడలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవన నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా నాణ్యతతో నిర్మించేలా చూడాలని సూర్యాపేట జిల్లా జడ్జి గోవర్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా జడ్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా కోదాడలో కోర్టులను సందర్శించేందుకు మొదటిసారిగా వచ్చిన సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్యాలు స్వాగతం పలికారు. అనంతరం కోర్టు పరిసర ప్రాంతాలతో పాటు నూతనంగా నిర్మించే కోర్టు స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. బార్ అసోసియేషన్ సభ్యులు నూతన భవన నిర్మాణంలో నాణ్యత లోపించకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా కోదాడ కోర్టులో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ నాయకులు జిల్లా జడ్జిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్య దర్శి రామిరెడ్డి, కోదాడ పట్టణ సీఐ రాము, ఎస్ఐ మల్లేష్, న్యాయవాదులు వెజేల్ల రంగారావు, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, అబ్దుల్ రహీం, బండి వీరభద్రం, కోడూరు వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, శరత్ కుమార్, మురళి, బండారు రమేష్ బాబు పాల్గొన్నారు.

# సింగారంలో బెల్ట్ షాపుల నిర్మూలనకు ప్రతిజ్ఞ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు బెల్టుషాపుల నిర్మూలనకు శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమన పల్లి సైదులు ఆధ్వర్యంలో మునుగోడు మండలంలోని సింగారం గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామంలో బెల్టు షాపులు లేకుండా చేస్తామని, ఎమ్మెల్యే ఆదేశాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మద్యం అమ్మకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో చర్యలు చేపట్టాలని కోరారు. మద్యం అమ్మకాలు జరుగకుండా ఉంటే గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చెందుతాయని, యువత మద్యానికి బానిసలు కాకుండా ఉండగలుగుతారని ఎమ్మెల్యే ఆలోచన, లక్ష్యం ప్రకారం అందరం ముందుకు సాగుదామని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్ జిల్ల లక్ష్మమ్మ, పోగుల ప్రకాష్, దేప జాన్ రెడ్డి, ఉప్పునూతల వెంకన్న, సోమగాని రమేష్, కుంభం రామ్ రెడ్డి, రావుల నర్సింహ, పగిళ్ళ శ్రీనివాస్, యంపల్ల వెంకన్న, జంగం చంద్రశేఖర్, కోడి అర్జున్, పిట్టల శ్రావణ్ కుమార్, ఉప్పునూతల లింగస్వామి, సోమగాని నాగమ్మ, మర్రి సతమ్మ, నకరికంటి రమణమ్మ, నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబుని కలసిన శ్రీనివాస్ శర్మ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దూదిల్ల శ్రీధర్ బాబుని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పంచాంగం ఇచ్చినవాళ్లు భోపా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వింజమూరి సుధాకర్ టిఎన్జీవోస్ రాష్ట్ర నాయకులు మాత్రవాడి శ్రవణ్ కుమార్ తెలంగాణ బ్రాహ్మణ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షులు సిరి ప్రగడ శ్రీనివాస శర్మ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రాక్షి నరసింహ, భోపా కంచనపల్లి కిరణ్ కుమార్, ఇండస్ట్రీస్ అనిల్ తదితరులు పాల్గొని మంత్రిని సన్మానించడం జరిగింది.

# అన్ని దానాల కంటే విద్యాదానమే గొప్పది

## - బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

## - ప్రభుత్వ బడులను బలోపేతం కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

## - ఒక వ్యక్తి ఒక్కో విద్యార్థిని దత్తత తీసుకోని చదివించాలి

మునుగోడు, మేజర్‌న్యూస్ : అన్ని దానాల కంటే విద్యాదానమే గొప్పది అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కోతులారం గ్రామంలో కోతులారం గ్రామ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులతో పాటు మెరిట్ విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటును మండల విద్యాధికారి నరసింహతో కలిసి అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా అడ్మిషన్ పొందిన చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ఐటి కంపెనీల ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారవేత్తలు ప్రతి ఒక్కరూ ఒక్కో విద్యార్థిని దత్తత తీసుకోవలన్నారు. వారు ఉన్నత చదువులు చదివే వరకు చదివించాలని అప్పుడే సమాజంలో తమ కోరుకున్న కీర్తి ప్రతిష్టలు పొందుతారన్నారు. మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాలు చేరుకోగలరని తెలిపారు. కోతులారం ఉద్యోగుల సంఘం నాయకులు కందుల రవికుమార్ తేజ్, కందుల జగదీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జాజుల పారిజాత, సింగిల్ విండో డైరెక్టర్ వట్టికోటి వెంకటేష్, మాజీ సర్పంచ్ జాజుల వెంకటేష్, గురుజ నరసింహ గౌడ్, కిస్టాపురం మాజీ ఎంపీటీసీ బిమనపల్లి సైదులు, కోతులారం ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు కందుల నరసింహ గౌడ్, కందుల జగదీశ్వర్ గౌడ్, ప్రవీణ్, ప్రదీప్, జాల శ్రీనివాస్, బంగారు చంద్రశేఖర్, కమటాల ప్రశాంత్, రవికుమార్, మహిళలు పాల్గొన్నారు.

